PROFILE UPDATION

రిటర్న్ పీరియాడిసిటీ మరియు రిటర్న్ టైపు ఎంపిక తెలియచేయుట

S.NO.	వివరణ	ఎంపిక	
1	క్రిందటి ఆర్థిక సంవత్సరంలో మీ వార్షిక టర్నోవర్Rs. 5 కోట్ల లోపల వుందా?	అవును ◯	కాదు ◯
2	S.No.1 కి సమాధానం అవును అయితే, మీరు రిటర్న్ త్రైమాసికం నకు ఒకసారి ఫైల్ చేయాలి అనుకుంటున్నారా ?	అవును ◯	కాదు ◯
3	S.No.2 కి మీ సమాధానం అవును అయితే, మీ రిటర్న్ ఎంచుకోండి-		
	(i) సహజ్	అవును ◯	కాదు ◯
	(ii) సుగం	అవును ◯	కాదు ◯
	(iii) నార్మల్ (క్వార్టర్లీ)	అవును ◯	కాదు ◯

గమనిక:

1. పన్ను చెల్లింపుదారులు త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయు ఆప్షన్ డిక్లేర్ చేయనిచో, ఫైల్ చేయు రిటర్న్ యొక్క పీరియాడిసిటీ నెలవారీగా పరిగణింపబడుతుంది.

2. కొత్తగా రిజిష్టర్డ్ కాబడ్డ పన్ను చెల్లింపుదారుల యొక్క టర్నోవర్ జీరో గా పరిగణించుట వలన వారికీ నెలవారీ రిటర్న్ లేక సహజ్, సుగం, లేక త్రైమాసిక (నార్మల్) రిటర్న్ ఫైల్ చేసుకొనే అవకాశం కలదు.

3. ఫైల్ చేయు రిటర్న్ యొక్క పీరియాడిసిటీ(త్రైమాసికం నుండి నెలవారీ లేక నెలవారీ నుండి త్రైమాసికం) మార్చుకొనే అవకాశం పన్ను చెల్లింపు దారుని కి మొదటి రిటర్న్ ఫైల్ చేయునపుడు ఒకసారి మాత్రమే అనుమతించ బడుతుంది.

4. ఫైల్ చేయు రిటర్న్ యొక్క పీరియాడిసిటీ వచ్చే ఆర్థిక సంవత్సరములో మొదటి రిటర్న్ ఫైల్ చేయు నపుడు మారిస్తే తప్ప ఆ ఆర్థిక సంవత్సరంలో రిటర్న్ యొక్క పీరియాడిసిటీ లో ఎటువంటి మార్పు ఉండదు.

5. పన్ను చెల్లింపు దారుడు త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయు విధానం ఎంచుకొన్నట్లైతే వారు త్రైమాసిక రిటర్న్- సహజ్, సుగం, లేక త్రైమాసిక (నార్మల్) లలో ఏదైనా ఒక దానిని ఎంచుకోవచ్చు.

6. పన్ను చెల్లింపు దారుడు త్రైమాసిక (నార్మల్) రిటర్న్ నుండి సహజ్, సుగం రిటర్న్ లకు మార్చుకొనుటకు మరియు సుగం రిటర్న్ నుండి సహజ్ రిటర్న్ లకు మార్చుకొనుటకు త్రైమాసికం మొదట్లో ఆర్థిక సంవత్సరం లో ఒకసారి మాత్రమే అవకాశం కలదు.

7. సహజ్ రిటర్న్ ఫైల్ చేయు పన్ను చెల్లింపుదారులు సుగం లేక త్రైమాసిక(నార్మల్) రిటర్న్ మార్చుకొనుటకు మరియు సుగం రిటర్న్ ఫైల్ చేయు పన్ను చెల్లింపుదారులు త్రైమాసిక(నార్మల్) రిటర్న్ మార్చుకొనుటకు ఏదైనా త్రైమాసికం మొదట్లో ఆర్థిక సంవత్సరంలో ఎన్ని సార్లు అయినా చేయవచ్చును.

8. త్రైమాసిక "సహజ్" రిటర్న్ ఫైల్ చేయుటకు ఎంచుకొన్న పన్ను చెల్లింపుదారుడు B2C క్యాటగిరీ క్రింద అవుట్ వార్డ్ సప్లైస్ మరియు రివర్స్ ఛార్జ్ క్రింద పన్ను చెల్లించాల్సిన ఇన్వార్డ్ సప్లైస్

వివరములు మాత్రమే డిక్లేర్ చేయగలడు. అటువంటి పన్ను చెల్లింపుదారుడు, సెక్షన్ 52 క్రింద పన్ను చెల్లించాల్సి వచ్చిన E- కామర్స్ ఆపరేటర్ కు ఎటువంటి సప్లైస్ చేయలేడు. అటువంటి పన్ను చెల్లింపుదారుడు, మిస్సింగ్ ఇన్వాయిస్ లపై క్రెడిట్ తీసుకొనరాదు. మరియు ఎటువంటి ఇతర విధములైన సప్లైస్ కూడా చేయజాలడు. అయితే నిల్ రేట్, పన్ను మినహాయింపు లేక GST లేని సప్లైస్ చేయగలడు వీటి వివరములను said రిటర్న్ లో డిక్లేర్ చేయనవసరం లేదు.

9. త్రైమాసిక "సుగం" రిటర్న్ ఫైల్ చేయుటకు ఎంచుకొన్న పన్ను చెల్లింపుదారుడు B2C మరియు B2B క్యాటగిరీ క్రింద అవుట్ వార్డ్ సప్లైస్ మరియు రివర్స్ ఛార్జ్ క్రింద పన్ను చెల్లించాల్సిన ఇన్వార్డ్ సప్లైస్ వివరములు మాత్రమే డిక్లేర్ చేయగలడు. అటువంటి పన్ను చెల్లింపుదారుడు, సెక్షన్ 52 క్రింద పన్ను చెల్లించాల్సి వచ్చిన E-కామర్స్ ఆపరేటర్ కు ఎటువంటి సప్లైస్ చేయలేడు. అటువంటి పన్ను చెల్లింపుదారుడు, మిస్సింగ్ ఇన్వాయిస్ లపై క్రెడిట్ తీసుకొనజాలడు మరియు ఎటువంటి ఇతర విధములైన సప్లైస్ కూడా చేయరాదు. అయితే నిల్ రేట్, పన్ను మినహాయింపు లేక GST లేని సప్లైస్ చేయగలడు వీటి వివరములను రిటర్న్ లో డిక్లేర్ చేయనవసరం లేదు.

10. నెలవారీ లేక త్రైమాసిక "నార్మల్" రిటర్న్ ఫైల్ చేయు పన్ను చెల్లింపుదారుడు అన్ని రకాల అవుట్ వార్డ్ సప్లైస్, ఇన్వార్డ్ సప్లైస్ డిక్లేర్ చేయగలడు, మరియు మిస్సింగ్ ఇన్వాయిస్ లపై క్రెడిట్ తీసుకోగలడు

సూచనలు(ఫారం GST ANX-1)

సాధారణ సూచనలు:-

1. పదాలు ఉపయోగించినవి-
   - (a) GSTIN : వస్తు సేవల గుర్తింపు సంఖ్య
   - (b) UIN : ప్రత్యేక గుర్తింపు సంఖ్య
   - (c) HSN code : HSN కోడ్
   - (d) POS : సప్లై చేసిన ప్రదేశం
   - (e) B2B : GSTIN లేక UIN కలిగియున్న రిజిస్టర్డ్ సప్లయర్ లకు చేసిన సప్లై
   - (f) B2C : GSTIN లేక UIN లేని వ్యక్తుల కు లేక వినియోగ దారులకు చేసిన సప్లై
   - (g) Type of document: ఇన్వాయిస్, రివైజ్డ్ ఇన్వాయిస్, డెబిట్/ క్రెడిట్ నోట్ , బిల్ అఫ్ సప్లై, బిల్ అఫ్ ఎంట్రీ మొదలైనవి
   - (h) ARN : రసీదు గుర్తింపు నెంబర్

2. రిజిస్టర్డ్ కాబడిన వ్యక్తి త్రైమాసికం నకు సంబంధించిన డాక్యుమెంట్ వివరములు ఆ త్రైమాసికంలో ఎప్పుడైనా లేక ముందు కాలమునకు సంబంధిచిన వాటిని సెప్టెంబర్ నెలకు సంబంధించిన రిటర్న్ ఫైల్ చేయటానికి గల కాలపరిమితి లోపల లేక వార్షిక రిటర్న్ ఫైల్ చేయుటకు ముందు లేక వార్షిక సంవత్సరం తర్వాత వచ్చే రెండు త్రైమాసికముల లోపల ఏది ముందయితే ఆ లోపల, తరవాత నెల 23 నుంచి 25 తారీఖులు మినహాయించి అప్లోడ్ (upload) చేయవచ్చును.

3. సర్వీస్ లు సప్లైస్ చేయుట కొరకు తీసుకొన్న అడ్వాన్స్ వివరములు దీనిలో తెలుపరాదు . ఈ వివరములు GST RET-2 (Sahaj) రిటర్న్ నందు గల టేబుల్ 3C(1) మరియు 3C(2) లో తెలుపవలెను

4. అవుట్ వార్డ్ సప్లైస్ కి పన్ను రివర్స్ ఛార్జ్ కింద చెల్లింపవలసి వస్తే వాటి వివరములు వాటి గ్రహీత మాత్రమే తన ANX-1 నందు తెలియ చేయవలెను. సప్లయర్ తెలియచేయనక్కర్లేదు. అటువంటి సప్లైస్ వివరములు GSTIN వారీగా చెల్లించవలసిన పన్ను, పన్ను పరిధిలోనికి వచ్చే విలువ డెబిట్/క్రెడిట్ నోట్ మరియు చెల్లించిన అడ్వాన్స్(అడ్వాన్స్ పై ఇంతకు ముందు చెల్లించిన పన్ను) మినహాయించి తెలుపవలెను.

5. పన్ను చెల్లింపుదారులకు సంబంధిత టేబుల్ నందు HSN కోడ్ తెలియు చేయుట లేక ఖాళీగా వదిలివేయుట అనే ఐచ్ఛిక సౌకర్యం కలదు.

6. పన్ను పరిధిలోనికి వచ్చే విలువ మరియు పన్ను రేట్ ను అనుసరించి , GST సిస్టం పన్ను మొత్తాన్నిలెక్కిస్తుంది. ఆ విధముగా లెక్కించబడిన పన్ను క్రెడిట్ నోట్ /డెబిట్ నోట్ ఇవ్వటం తప్ప మరేవిధముగా మార్చుటకు అవకాశం లేదు. కానీ సెస్సు విలువ మాత్రం పన్ను చెల్లింపుదారుడే తెలియ చేయాలి.

7. అన్ని రకముల సప్లైస్ కి సప్లై చేసిన ప్రదేశం(PLACE OF SUPPLY "POS") వివరములు తప్పనిసరి. రాష్ట్రం లోపల(INTRA STATE) చేసిన సప్లైస్ కి, సప్లై ప్రదేశం(POS) సప్లయర్ రిజిస్టర్డ్ కాబడిన రాష్ట్రం అవుతుంది.

8. IGST సప్లైస్ కి వర్తించే పన్ను రేటు ను డ్రాప్ డౌన్ మెనూ నుంచి ఎంపిక చేసుకోవలెను. రాష్ట్రం లోపల(INTRA STATE) చేయు సప్లైస్ కి వర్తించు టాక్స్ రేటు IGST రేటు లో సగం CGSTకి, సగం SGSTకి. ఒకవేళ సెస్సు వర్తించేటట్లైతే దానిని సెస్సు కాలమ్ నందు తెలియపర్చవలెను.

9. సప్లై విలువ, పన్ను మొత్తం ని రెండు డెసిమల్ వరకు పూర్ణ సంఖ్యలో తెలియచేయవచ్చును.

10. టేబుల్ 3H కి సంబంధించి, సప్లయర్ GSTIN అందుబాటులో వున్నట్లైతే దానిని తెలియచేయవలెను. GST రిజిస్టర్ కానీ వ్యక్తులనుండి తీసుకొన్న సప్లైస్ కి రివర్స్ ఛార్జ్ ప్రకారము పన్ను చెల్లించవలసి వస్తే, వారియొక్క PAN నెంబర్ తెలుపవలెను.

11. ఎక్కడైనా సప్లై విలువ డెబిట్ నోట్/క్రెడిట్ నోట్ పరిగణనలోనికి తీసుకొన్నతర్వాత నెగటివ్ విలువ వస్తే దానిని అదేవిధముగా తెలియచేయవలెను ఉ.దా. (-100)

12. ఈ రిటర్న్ విధానం అమలులోనికి రాని ముందు సమయమందు గల డాక్యుమెంట్ వివరములు ఈ అనుబంధం నందు గల సంబంధిత టేబుల్ నందు అప్లోడ్ చేయవచ్చు. ఈ వివరములు ఇంతకుముందు GSTR-1 ఫారం నందు అప్లోడ్ చేసి వుండరాదు. ఈ అనుబంధం నందు డిక్లేర్ చేసి అప్లోడ్ చేసిన అన్ని సప్లైస్ చెల్లించాల్సిన పన్ను కొరకు లెక్కింపబడుతాయి. ఒకవేళ సంబంధిత టేబుల్ GSTR.1 నందు ఉండి ఈ ఫారం నందు లేనట్లయితే అటువంటి పన్ను లయబిలిటీ GST RET-2 రిటర్న్ నందు గల టేబుల్ 3A(2) లేక 3C(3) ద్వారా చేయవలెను.

B. టేబుల్ నిర్దిష్ట సూచనలు

వరుస సంఖ్య	టేబుల్ సంఖ్య	సూచనలు
1	2	3
1	3A	రిజిస్టర్ కానీ వ్యక్తులకు మరియు వినియోగదారులకు చేసిన సప్లైస్ ఈ టేబుల్ నందు తెలియచేయవలెను. చేసిన సప్లైస్ టాక్స్ రేట్ వారీగా డెబిట్ నోట్/ క్రెడిట్ నోట్ మినహాయించి తెలుపవలెను. HSN కోడ్ టేబుల్ నందు తెలియ చేయవలసిన అవసరం లేదు
2	3H	➢ చేసిన సప్లైస్ కి పన్ను రివర్స్ ఛార్జ్ కింద చెల్లింపవలసి వస్తే వాటి వివరములు వాటి గ్రహీత మాత్రమే తెలియ చేయవలెను. ఈ టేబుల్ నందు ఇన్వాయిస్ వారి వివరములు తెలియచేయనవసరం లేదు

		➢ నెలలో/త్రైమాసికం లో సప్లైస్ కొరకు చెల్లించిన అడ్వాన్స్ వివరములు తెలియ పరచవలెను. ➢ క్రెడిట్ నోట్/డెబిట్ నోట్ మరియు టాక్స్ చెల్లించిన అడ్వాన్స్ లు మినహాయించి తర్వాత వచ్చే సప్లైస్ విలువ. ➢ సప్లయర్ కి అడ్వాన్స్ మాత్రమే చెల్లించినచో దీనిని తెలియ పరచినపుడు క్రెడిట్ మెయిన్ రిటర్న్ నందు గల టేబుల్ 4 నందు రివర్స్ చేయవలెను. ఈ క్రెడిట్ సప్లైస్ తీసుకున్న తర్వాత మరియు సప్లయర్ ఇన్వాయిస్ ఇచ్చినపుడు మాత్రమే ఉపయోగించాలి.

సూచనలు(ఫారం GST ANX-2)

1. సంబంధిత సప్లయర్ అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ వివరములు [సప్లయర్ ఫైల్ చేసిన రిటర్న్ నెలవారీ లేక త్రైమాసిక రిటర్న్(నార్మల్, సహజ్, సుగం) అనే దానితో సంబంధం లేకుండా] ఎప్పటికప్పుడు అవి ఈ అనుబంధం నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంటాయి. వీటిని గ్రహీత ఆ డాక్యుమెంట్ లు అప్లోడ్ చేసిన తర్వాత వచ్చే నెల 10 వ తారీకు లోపల అంగీకరించుట లేక రీసెట్/అన్ లాక్ చేయగలడు. దాని తర్వాత కింద వరుస సంఖ్య 2 లో చెప్పబడిన విధానము వర్తిస్తుంది.

2. ఆటోమేటిక్ గా నమోదు కాబడిన డాక్యుమెంట్ లను గ్రహీత ఆ డాక్యుమెంట్ లు అప్లోడ్ చేసిన సంబంధిత నెల తర్వాత వచ్చే 10 వ తారీకు తర్వాత కూడా అంగీకారము, తిరస్కారము, పెండింగ్ లో ఉంచటం నిరంతరంగా చేయవచ్చును. అయితే త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయువారికి తిరస్కరించిన డాక్యుమెంట్ల సమాచారం మరియు తిరస్కరించబడునటువంటి డాక్యుమెంట్ల పై ఎలాంటి తదుపరి చర్యలైన తర్వాత త్రైమాసిక రిటర్న్ నందు మాత్రమే తీసుకొనగలరు.

3. డాక్యుమెంట్ కి అంగీకారము తెలియచేయటమనగా ఆ డాక్యుమెంట్ లో చెప్పబడిన సప్లైస్ రిటర్న్ ఫైల్ చేయుటకు ముందే గ్రహీత స్వీకరించారని మరియు ఫారం GST ANX-1 నందు తెలుపబడిన ఆ డాక్యుమెంట్ వివరములు సరైనవని అర్థం.

4. అంగీకరించిన డాక్యుమెంట్ ని మార్పులు చేయటానికి సంబంధిత సప్లయర్ కి అవకాశం ఉండదు. అయితే ఇటువంటి వాటిని పరిష్కరించుటకు విడిగా సౌకర్యం కల్పించబడుతుంది

5. రిటర్న్ ప్రక్రియలో, ఇన్వాయిస్ లోపం ఫైనాన్సియల్ డెబిట్ లేక క్రెడిట్ నోట్ ద్వారా సవరణ చేయటానికి వీలుపడకపోతే వాటిని తిరస్కరించాలి. ఉదా:

   a. HSN కోడ్, టాక్స్ రేట్, విలువ మొదలగు వివరములను గ్రహీత అంగీకరించనట్లయితే, ఈ లోపాలను డెబిట్/క్రెడిట్ నోట్ ల ద్వారా సవరించలేరు;
   b. గ్రహీత GSTIN వివరములు తప్పుగా నమోదు చేసినట్లయితే, ఆ డాక్యుమెంట్ వివరములు సప్లై కి సంబంధం లేని వ్యక్తి యొక్క GST ANX-2 నందు కనిపిస్తూవుంటుంది. ఈ లోపాలను డెబిట్/క్రెడిట్ నోట్ ల ద్వారా సవరించలేరు.

6. సప్లయర్ యొక్క GST ANX-1 నందు తిరస్కరించబడినట్లు గా చూపబడిన డాక్యుమెంట్ లను సప్లయర్ సవరణలు చేయగలడు.

7. పెండింగ్ లో ఉంచటం అనగా గ్రహీత ఇన్వాయిస్ నందు గల వివరములు అంగీకరించుట లేదా తిరస్కరించుట అనే నిర్ణయము వాయిదా వేసుకోవటం. దీనికి అనేక కారణములు ఉండవచ్చు. అవి సప్లైస్ ఇంకా పొందకపోవటం, గ్రహీత ప్రస్తుతానికి వాటిపై ఐటీసీ తీసుకోవటమనేది నిర్ణయించుకోలేకపోవటం మొదలైనవి.

8. పెండింగ్ ఇన్వాయిస్ కి సంబంధిచిన ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ మెయిన్ రిటర్న్ GSTR RET-2 యొక్క టేబుల్ 4A నందు లెక్కింపబడదు. అటువంటి ఇన్వాయిస్ లు తర్వాత టాక్స్ పీరియడ్ కి సంబంధిచిన GST ANX-2 నందు తెలుపబడుతాయి.

9. పెండింగ్ లో ఉంచ బడిన ఇన్వాయిస్ లు గ్రహీత రిజెక్ట్ చేయనంతకాలం వాటిని సప్లయర్ మార్పులు చేయుటకు వీలు పడదు.

10. ANX-2 నందు గల డాక్యుమెంట్ ల పై స్థిరమైన చర్య అంగీకారము, రిజెక్ట్ చేయటం లేక పెండింగ్ లో ఉంచుట జరగకుండా రిటర్న్ ఫైల్ చేసినచో అటువంటి అన్ని డాక్యుమెంట్ లు అంగీకరించినట్లుగా పరిగణింపబడుతాయి. ఈ రకముగా అంగీకరించునట్లు పరిగణింపబడిన డాక్యుమెంట్ ల కి సంబంధిచిన ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ మెయిన్ రిటర్న్ GST RET-2 యొక్క టేబుల్ 4A నందు ప్రతిబింబిస్తుంది.

11. సప్లయర్ రిటర్న్ ఫైలింగ్ స్థితి (ఫైల్ చేసారో లేదో) గ్రహీతకు త్రైమాసికం యొక్క ఫారం ANX-2 ద్వారా రిటర్న్ ఫైల్ చేయటానికి గల కాలపరిమితి ముగిసిన తర్వాత తెలుపబడుతుంది. గ్రహీత సప్లయర్ రిటర్న్ ఫైల్ చేయు పరిస్థితి గురించి తనిఖీ చేసు కోవచ్చు. ఈ స్థితి ఐటీసీ అర్హతకు ఆటంకం కలిగించదు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ అర్హత అనేది చట్టప్రకారం నిర్ణయింపబడుతుంది.

12. సప్లయర్ ట్రేడ్ పేరు GSTIN తో సహా చూపబడుతుంది. ట్రేడ్ పేరు అందుబాటులో లేనట్లైతే లీగల్ పేరు చూపబడుతుంది.

13. అంగీకరించి ఐటీసీ క్రెడిట్ వాడుకున్న డాక్యుమెంట్ లను వెతికి రిజెక్ట్ చేయటానికి ప్రత్యేక కార్యాచరణ అందిచబడుతుంది. ఇటువంటి డాక్యుమెంట్ పై వాడుకున్న ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ రివెర్సల్ ఫారం GST RET-2 యొక్క టేబుల్ 4B(1)నందు చూపించబడుతుంది. ఇది ఫారం GST RET-2 యొక్క టేబుల్ 4A(6) నందు అడ్జస్ట్ చేసి వాడుకున్న ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ మొత్తం లెక్కించాలి. అయితే గ్రహీత ఇటువంటి రివెర్సల్ పై, చట్టప్రకారం తగిన వడ్డీ చెల్లించవలసి ఉంటుంది.

14. త్రైమాసికమునకు సంబంధిచిన మెయిన్ రిటర్న్ GSTR RET-2 ఫైల్ చేసిన పిదప GST ANX-2 ఫైల్ చేసినట్లు పరిగణింపబడుతుంది.

15. సప్లయర్ వరుసగా రెండు టాక్స్ కాలానికి సంబంధించిన రిటర్న్ లు ఫైల్ చేయకుండా తరువాత వచ్చే నెలలో డాక్యుమెంట్ లను ANX-1 నందు అప్లోడ్ చేసినచొ అవి గ్రహీత యొక్క ANX-2 నందు "వీటిపై ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ అందుబాటులో ఉండదని" సూచనతో కనిపిస్తూ ఉంటుంది. వేరే విధముగా చెప్పాలంటే అటువంటి డాక్యుమెంట్ లు గ్రహితకి కనిపిస్తూవుంటాయి తప్ప వాటిపై ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేసుకోలేడు. వాటిని గ్రహీత రిజెక్ట్ చేయటం కానీ సప్లయర్ రిటర్న్ ఫైల్ చేసేవరకు పెండింగ్ లో ఉంచటం కానీ చేయవచ్చు. సప్లయర్ ఒకవేళ త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేస్తుంటే దానికి కాలపరిమితి ఒక త్రైమాసికం అనగా ఒక త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయకపోతే, తర్వాత త్రైమాసికం లో అప్లోడ్(upload) చేసిన ఇన్వాయిస్ ల పై గ్రహీత క్రెడిట్ క్లెయిమ్ చెయ్యలేడు.

సూచనలు(ఫారం GST RET-2)

1. ఒకవేళ ఎటువంటి సప్లైస్ లేని పక్షం లో లేక తీసుకొని పక్షం లో , నిల్ రిటర్న్ SMS ద్వారా తెలియ చేయు సదుపాయం కలదు.

2. సప్లై వివరములు ANX-1 నందు అప్లోడ్ చేసిన తర్వాత మరియు GST ANX-2 నందు ఆటోమేటిక్ గా అప్లోడ్ అయినా వివరములు పై చర్యలు తీసుకొన్న తర్వాత, పన్ను చెల్లింపుదారుడు మెయిన్ రిటర్న్ GST RET-2 ఫైల్ చెయవలసి ఉంటుంది.

3. ANX-1 మరియు ANX-2 ద్వారా డిక్లేర్ చేయబడిన సమాచారం మెయిన్ రిటర్న్ నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది(Form GST RET-2).

4. గ్రహీత దగ్గరనుంచి అధికముగా వసూలు చేసిన పన్ను వివరములు మెయిన్ రిటర్న్(GST RET-2) నందు గల టేబుల్ 3A లో S.NO. 2 వద్ద లయబిలిటీ గా తెలియచేయవలెను.

5. రిజెక్ట్ చేసిన డాక్యుమెంట్ల వివరములు , సప్లయర్ తప్పుగా అప్లోడ్ చేసినవి, సప్లైస్ ఇంకా రాకుండా ANX-2 నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడినవి, రివెర్సల్, అడ్జెస్ట్ మెంట్ మొదలైనవి టేబుల్ 4 నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడుతాయి.

6. సెక్షన్ 51 కింద పన్ను మినహాయింపుదారులు లేక 52 కింద పన్ను చెల్లించాల్సిన వ్యక్తులు, వారు ఫైల్ చేసిన రిటర్న్ GST RET-7 & GST RET-8 ఆధారముగా TDS/TCS మొత్తం ఎల్రక్టానిక్ కాష్ లెడ్జెర్ నందు క్రెడిట్ కాబడుతుంది. అయితే SAHAJ రిటర్న్ ఫైల్ చేయు వారు ఈ- కామర్స్ ఆపరేటర్స్ (సెక్షన్ 52 కింద టాక్స్ చెల్లించవలసినవారు) ద్వారా సప్లైస్ చేయటానికి అనుమతించబడరు కనుక ఈ టేబుల్ పాతరిటర్న్ పద్ధతి నుండి కొత్త రిటర్న్ పద్ధతి మారే సమయంలో మాత్రమే ఉపయోగించవలెను.

7. ఆలస్యముగా ఫైల్ చేయు రిటర్న్ కి , ఆలస్యముగా చెల్లించే పన్నులకు, ముందు టాక్స్ కాలానికి సంబంధించిన ఇన్వాయిస్ అప్లోడ్ చేసి చెల్లించే పన్నులకు మొదలైన వాటికి సంబంధించిన వడ్డీ, అపరాధ రుసుము సిస్టం లెక్కిస్తుంది. క్రెడిట్ రివెర్సల్ పై చెల్లించాల్సిన వడ్డీని పన్ను చెల్లింపుదారుడు స్వీయ మదింపు చేసి తెలుపవలెను.

8. పన్ను చెల్లింపు కొరకు ఐటీసీ అదే హెడ్ లేక ఐటీసీ క్రాస్ యుటిలై జేషన్ చట్టప్రకారం రూల్స్ ననుసరించి చేయవచ్చును. మిగిలి ఉన్న పన్ను కి క్యాష్ చెల్లింపులు చేయ వలెను.

9. రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లించాల్సిన సప్లైస్ కి సంబంధిచిన పన్ను, వడ్డీ , లేట్ ఫీజు, పెనాల్టీ మొదలైన వాటికీ క్యాష్ చెల్లింపులు చేయవలెను .

10. ఐటీసీ వినియోగ సూచనలు పేమెంట్ టేబుల్ నందు కలిగి ఉంటుంది. అయితే పన్ను చెల్లింపుదారుడు ఐటీసీ వినియోగ సూచనలను చట్టప్రకారం రూల్స్ ననుసరించి మార్చుకొనే అవకాశం కలదు.

11. ఇంతకు ముందు కాలానికి సంబంధించిన నెగటివ్ టాక్స్ లయబిలిటీ , ప్రస్తుత కాలానికి సంబంధించిన టాక్స్ లయబిలిటీ తో కలిపి అడ్జెస్ట్ మెంట్ చేసుకొనే అవకాశం కలదు.

12. పన్ను చెల్లించుటకు ముందు ఎలక్ట్రానిక్ క్యాష్ లెడ్జెర్, ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జెర్ నందు గల బాలన్స్ లను చూసుకొనే అవకాశం కలదు

13. టేబుల్ 3 B నందు ప్రస్తావించిన రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లించాల్సిన సప్లైస్ విలువ (తీసుకొనే సప్లైస్) టర్నోవర్ నందు కలుపబడదు. టాక్స్ లయబిలిటీ లెక్కించుటకై మాత్రమే పన్ను కలుపబడుతుంది.

14. పన్ను చెల్లింపునకు తగిన బాలన్స్ ఎలక్ట్రానిక్ కాష్ లెడ్జెర్ నందు లేనిచో, పన్ను చెల్లింపు చేయటకై చలాన్ క్రియేట్ చేసే సదుపాయం కలదు

15. ప్రస్తుత రిటర్న్ ఫైలింగ్ పద్ధతి ప్రవేశపెట్టుటకు ముందు గల కాలానికి సంబంధించిన లయబిలిటీ లేక ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ అడ్జెస్ట్ మెంట్, టేబుల్ 3(టాక్స్ లయబిలిటీ) లేక టేబుల్ 4(ఇన్పుట్ టాక్స్ క్రెడిట్) నందు ప్రస్తావించవలెను.

B. టేబుల్ నిర్దిష్ట సూచనలు

టేబుల్ సంఖ్య	టేబుల్ పార్ట్	సూచనలు
1	2	3
	అవుట్వోర్డ్ సప్లైస్, రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లింపవలసిన ఇన్వార్డ్ సప్లైస్ యొక్క సారాంశం	
	A. <u>అవుట్వోర్డ్ సప్లైస్ వివరములు</u>	
	1.	వినియోగదారులకు, రిజిస్టర్ కానీ వ్యక్తులకు చేసిన పన్ను పరిధిలోకి వచ్చే సప్లైస్ వివరములు ఫారం GST ANX-1 యొక్క టేబుల్ 3 A నందు ఆటోమేటిక్ గ నమోదు కాబడుతాయి. ఇది డెబిట్ నోట్/క్రెడిట్ నోట్ లు పరిగణలోనికి తీసుకొన్న తర్వాత వచ్చే నికర విలువ

	2	కొత్త రిటర్న్ విధానము ప్రవేశ పెట్టుటకు ముందు కాలానికి సంబంధించి చెల్లించాల్సిన లయబిలిటీ మరియు చెల్లించాల్సిన ఇతర లయబిలిటీ వివరములు పన్ను చెల్లింపుదారుడు ఇందులో పొందుపరచవలెను (ఒకవేళ గ్రహీత దగ్గరనుంచి అధికమొత్తం వసూలు చేసిన పన్ను సహా)
	B. రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లింపవలసిన ఇన్వార్డ్ సప్లైస్	
3	1	రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లింపవలసిన ఇన్వార్డ్ సప్లైస్ ఫారం GST ANX-1 టేబుల్ 3 A నుండి ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది. ఇది డెబిట్ నోట్/క్రెడిట్ నోట్ లు, అడ్వాన్స్ లు చెల్లించే సమయం లో పన్నుచెల్లించిన వాటిని మినహాయించి వచ్చే నికర విలువ
	C. తీసుకున్న/ అడ్జెస్ట్ చేసిన అడ్వాన్స్ లు మరియు తగ్గించిన ఇతర లయబిలిటీ ల వివరములు	
	1	ఈ కాలానికి సంబంధించిన సర్వీస్ లు సప్లై నిమిత్తము తీసుకొన్న అడ్వాన్స్ వివరములు రిఫండ్ రసీదు లను పరిగణనలోకి తీసుకొని పన్ను చెల్లింపుదారుడు దీనిలో నమోదు చేయవలెను. ఇది అడ్వాన్స్ లు తీసుకున్నట్లు ఇంతకు ముందు తప్పుగా నమోదు చేసినట్లయితే, దానితో అడ్జెస్ట్ చేసుకోవచ్చు
	2	ఇంతకు ముందు నమోదు చేసిన తీసుకున్న అడ్వాన్స్ ల అడ్జెస్ట్ మెంట్ వివరములు పన్ను చెల్లింపుదారుడు దీనిలో నమోదు చేయవలెను. అదనపు అడ్జెస్ట్ మెంట్ ఏమైనా ఉంటే అది తర్వాత టాక్స్ కాలానికి సంబంధించిన రిటర్న్ నందు తెలియ పరచ వలెను
	3	కాంపోజిషన్ లెవీ నుండి నార్మల్ లెవీ మారు క్రమములో అవుట్ పుట్ టాక్స్ లయబిలిటీ తగ్గినా లేక ఇతర తగ్గింపులు పన్ను చెల్లింపుదారుడు ఇందులో నమోదు చేయావలెను
	D. మొత్తం విలువ అండ్ టాక్స్ లయబిలిటీ	
	1	పార్ట్ A, B, C ల మొత్తం, సప్లైస్ విలువ మొత్తం మరియు వీటి లయబిలిటీ సిస్టం ఆటోమేటిక్ గా లెక్కిస్తుంది.
	ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్ కొరకు ఇన్వార్డ్ సప్లైస్ సారాంశం	
	A. ఫారం GST ANX-1 మరియు చర్యలు తీసుకొన్న ఫారం GST ANX-2 మరియు ఇతర క్లెయిమ్స్ నుండి ఆటోమేటిక్ గా నమోదు కాబడిన ఐటీసీ వివరములు	
	1.	రిటర్న్ ఫైల్ చేయక ముందు ఫారం GST ANX-2 నందు రిజెక్ట్ చేసిన డాక్యుమెంట్ ల లో కలిగి ఉన్న క్రెడిట్ మొత్తం క్రెడిట్/ డెబిట్ నోట్ లు మినహాయించి ఇందులో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది.

4	2	ఫారం GST ANX-2 నందు పెండింగ్ లో ఉంచిన డాక్యుమెంట్ ల లో కలిగి ఉన్న క్రెడిట్ మొత్తం క్రెడిట్/ డెబిట్ నోట్ లు మినహాయించి ఇందులో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది
	3	ఫారం GST ANX-2 నందు అంగీకరించిన (డీమ్డ్ అంగీకారం కలిపి) డాక్యుమెంట్ ల లో కలిగి ఉన్న క్రెడిట్ మొత్తం క్రెడిట్/ డెబిట్ నోట్ లు మినహాయించి ఇందులో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది
	4	అర్హత కలిగిన క్రెడిట్, సప్లైస్ రాలేదని GSTR-3B నందు క్లెయిమ్ చేసుకొని యెడల దానిని ఇక్కడ క్లెయిమ్ చేసుకోవలెను
	5	ఫారం GST ANX-1 టేబుల్ 3H నందు నమోదు చేయబడిన రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లించాల్సిన ఇన్వార్డ్ సప్లైస్ (డెబిట్/ క్రెడిట్ నోట్ లు మినహాయించి) పై ఉన్న క్రెడిట్, అడ్వాన్స్ లు చెల్లించే సమయం లో చెల్లించిన పన్ను వివరములు ఇందులో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతాయి.
	6	i) కొన్ని పరిస్థితుల లో సప్లయర్ ఇన్వాయిస్ కి సంబంధించి క్రెడిట్ నోట్ ఇస్తుంటారు, కానీ గ్రహీత ఆ ఇన్వాయిస్ ల పై శూన్య లేక పాక్షికంగా క్రెడిట్ తీసుకొని ఉంటాడు. క్రెడిట్ నోట్ అంగీకరించినట్లైతే క్రెడిట్ రివర్సల్ కి దారి తీస్తుంది ఇలా చేయటం వలన కొన్ని పరిస్థితులలో గ్రహీత రెండు సార్లు క్రెడిట్ రివెర్సల్ చేయటం జరుగుతుంది. దీని కొరకు సప్లయర్ ఇచ్చిన క్రెడిట్ నోట్ ల వలన కలిగిన నష్టం పై ఉన్న క్రెడిట్ స్వంతముగా అడ్జెస్ట్ చేసుకొనే సదుపాయం కలుగ చేయబడింది. **ఉదాహరణలు** a) మే నెలలో సప్లయర్, గ్రహీతకు రూ.1000కు ఒక ఇన్వాయిస్ ఇచ్చారు. గ్రహీత ఆ ఇన్వాయిస్ ను తన ఫారం GST ANX-2 నందు అంగీకరించటం వలన దానిపై వున్నా క్రెడిట్ గ్రహీత ఫారం GST RET-1 నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది. అయితే సప్లయర్ జూన్ నెలలో ఒక క్రెడిట్ నోట్ ఇచ్చారు దీనిని గ్రహీత తన ఫారం GST ANX-2 నందు అగీకరించటం జరిగింది. ఇలా క్రెడిట్ నోట్ అంగీకరించటం వలన , దానిపై ఉన్న క్రెడిట్ రివర్స్ కాబడి అది ఫారం GST RET-1నందు చూపబడుతుంది. ఇటువంటి పరిస్థితులలో ఎటువంటి అడ్జెస్ట్ మెంట్ చేయవలసిన అవసరం లేదు. b) మే నెలలో సప్లయర్, గ్రహీతకు రూ.1000కు ఒక ఇన్వాయిస్ ఇచ్చారు. గ్రహీత ఆ ఇన్వాయిస్ ను తన ఫారం GST ANX-2 నందు అంగీకరించి దానిపై వున్నా క్రెడిట్ లో మాత్రం ఫారం GST RET-1 నందు తీసుకోవటం

		జరిగింది. అయితే సప్లయర్ జూన్ నెలలో ఒక క్రెడిట్ నోట్ ఇచ్చారు దీనిని గ్రహీత తన ఫారం GST ANX-2 నందు అంగీకరించటం జరిగింది. ఇలా క్రెడిట్ నోట్ అంగీకరించటం వలన , దానిపై ఉన్న క్రెడిట్ రివర్స్ కాబడి అది ఫారం GST RET-1నందు చూపబడుతుంది. ఇటువంటి పరిస్థితులలో గ్రహీత 50% క్రెడిట్ పైకి అడ్జస్ట్ మెంట్ చేసుకో గలదు ఎందువలననగా మొదట ఒరిజినల్ ఇన్వాయిస్ పై 50% క్రెడిట్ మాత్రం తీసుకున్నాడు c) మే నెలలో సప్లయర్, గ్రహీతకు రూ.1000కు ఒక ఇన్వాయిస్ ఇచ్చారు. గ్రహీత ఆ ఇన్వాయిస్ ను తన ఫారం GST ANX-2 నందు అంగీకరించి దానిపై ఉన్న ఎటువంటి క్రెడిట్ ఫారం GST RET-1 నందు తీసుకోవటం జరగలేదు. అయితే సప్లయర్ జూన్ నెలలో ఒక క్రెడిట్ నోట్ ఇచ్చారు దీనిని గ్రహీత తన ఫారం GST ANX-2 నందు అంగీకరించటం జరిగింది. ఇలా క్రెడిట్ నోట్ అంగీకరించటం వలన , దానిపై ఉన్న క్రెడిట్ రివర్స్ కాబడి అది ఫారం GST RET-1నందు చూపబడుతుంది. ఇటువంటి పరిస్థితులలో గ్రహీత 100% క్రెడిట్ పైకి అడ్జస్ట్ మెంట్ చేసుకో గలదు ఎందువలననగా మొదట ఒరిజినల్ ఇన్వాయిస్ ఎటువంటి క్రెడిట్ తీసుకోలేదు ii) ఇతర ఐటీసీ రీ క్లెయిమ్ వివరములు ఇక్కడ తెలుపవలెను
	B. క్రెడిట్ రివర్స్ వివరములు	
	1.	ఏదైనా త్రైమాసికం లో ఒక డాక్యుమెంట్ అంగీకరించి రిటర్న్ ఫైల్ చేసిన పిదప గ్రహీత రిజెక్ట్ చేసినచో దాని విలువ, ఐటీసీ మొత్తం, రిజెక్ట్ చేసిన వెంటనే ఫైల్ చేయు రిటర్న్ లో ఇక్కడ ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది. ఈ మొత్తం డెబిట్ క్రెడిట్ నోట్ లు మినహాయించి నికరం.
	2.	గ్రహీత టేబుల్ 4A లో అందుబాటులో ఉన్న క్రెడిట్ నుండి అనర్హమైన క్రెడిట్ ని ఇక్కడ తెలుపవలెను
	3.	రూల్ 37,39,42 & 43 కింద రివర్స్ చేయబడ్డ క్రెడిట్ ఇక్కడ తెలుపవలెను.
	4	పైన S.NO. 1 TO 3 లో లేని ఇతర రివెర్సల్, కంపొజిషన్ లెవీ నుండి నార్మల్ లెవీ కి మారుక్రమములో తగ్గించబడ్డ ఐటీసీ వివరములు ఇక్కడ తెలుపవలెను
	C. రివెర్సల్ తర్వాత అందుబాటులో ఉన్న ఐటీసీ క్రెడిట్	

	1	టేబుల్ 4A నందు అందుబాటులో ఉన్న క్రెడిట్ మరియు టేబుల్ 4B నందు రివెర్సల్ గా తెలుప బడిన క్రెడిట్ కి గల తేడా ఆ టాక్స్ కాలానికి అందుబాటులో ఉన్న క్రెడిట్.
	D. త్రైమాసికంలో మొదట రెండు నెలలో ప్రకటించిన ఐటీసీ	
	1.	ఫారం GST PMT-08 లో మొదట రెండు నెలలో ప్రకటించిన ఐటీసీ S.NO. 1 & 2 వద్ద మొదట నెల, రెండో నెల వరుస క్రమములో త్రైమాసికంలో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది,
	E. అందుబాటులో ఉన్న నికర ఐటీసీ	
	1.	టేబుల్ 4C మరియు టేబుల్ 4D నందు తెలుప బడిన క్రెడిట్ మధ్య గల తేడా ఆ టాక్స్ కాలానికి నికరంగా అందుబాటులో ఉన్న క్రెడిట్ మరియు ఇది ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జర్ నందు వాడుకొనుటకు నమోదు చేయబడుతుంది

PROFILE UPDATION

రిటర్న్ పీరియాడిసిటీ మరియు రిటర్న్ టైపు ఎంపిక తెలియచేయుట

S.NO.	వివరణ	ఎంపిక	
1	క్రిందటి ఆర్థిక సంవత్సరంలో మీ వార్షిక టర్నోవర్Rs. 5 కోట్ల లోపల వుందా?	అవును	కాదు
2	S.No.1 కి సమాధానం అవును అయితే, మీరు రిటర్న్ త్రైమాసికం నకు ఒకసారి ఫైల్ చేయాలి అనుకుంటున్నారా ?	అవును	కాదు
3	S.No.2 కి మీ సమాధానం అవును అయితే, మీ రిటర్న్ ఎంచుకోండి-	అవును	కాదు
	(i) సహజ్	అవును	కాదు
	(ii) సుగం	అవును	కాదు
	(iii) నార్మల్ (క్వార్టర్లీ)	అవును	కాదు

గమనిక:

1. పన్ను చెల్లింపుదారులు త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయు ఆప్షన్ డిక్లేర్ చేయనిచో, ఫైల్ చేయు రిటర్న్ యొక్క పీరియాడిసిటీ నెలవారీగా పరిగణింపబడుతుంది.

2. కొత్తగా రిజిస్టర్డ్ కాబడ్డ పన్ను చెల్లింపుదారుల యొక్క టర్నోవర్ జీరో గా పరిగణించుట వలన వారికి నెలవారీ రిటర్న్ లేక సహజ్, సుగం, లేక త్రైమాసిక (నార్మల్) రిటర్న్ ఫైల్ చేసుకొనే అవకాశం కలదు.

3. ఫైల్ చేయు రిటర్న్ యొక్క పీరియాడిసిటీ(త్రైమాసికం నుండి నెలవారీ లేక నెలవారీ నుండి త్రైమాసికం) మార్చుకొనే అవకాశం పన్ను చెల్లింపు దారుని కి మొదటి రిటర్న్ ఫైల్ చేయునపుడు ఒకసారి మాత్రమే అనుమతించ బడుతుంది.

4. ఫైల్ చేయు రిటర్న్ యొక్క పీరియాడిసిటీ వచ్చే ఆర్థిక సంవత్సరములో మొదటి రిటర్న్ ఫైల్ చేయు నపుడు మారిస్తే తప్పా ఆ ఆర్థిక సంవత్సరంలో రిటర్న్ యొక్క పీరియాడిసిటీ లో ఎటువంటి మార్పు ఉండదు.

5. పన్ను చెల్లింపు దారుడు త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయు విధానం ఎంచుకొన్నట్లైతే వారు త్రైమాసిక రిటర్న్- సహజ్, సుగం, లేక త్రైమాసిక (నార్మల్) లలో ఏదైనా ఒక దానిని ఎంచుకోవచ్చు.

6. పన్ను చెల్లింపు దారుడు త్రైమాసిక (నార్మల్) రిటర్న్ నుండి సహజ్, సుగం రిటర్న్ లకు మార్చుకొనుటకు మరియు సుగం రిటర్న్ నుండి సహజ్ రిటర్న్ లకు మార్చుకొనుటకు త్రైమాసికం మొదట్లో ఆర్థిక సంవత్సరం లో ఒకసారి మాత్రమే అవకాశం కలదు.

7. సహజ్ రిటర్న్ ఫైల్ చేయు పన్ను చెల్లింపుదారులు సుగం లేక త్రైమాసిక(నార్మల్) రిటర్న్ మార్చుకొనుటకు మరియు సుగం రిటర్న్ ఫైల్ చేయు పన్ను చెల్లింపుదారులు త్రైమాసిక(నార్మల్) రిటర్న్ మార్చుకొనుటకు ఏదైనా త్రైమాసికం మొదట్లో ఆర్థిక సంవత్సరంలో ఎన్ని సార్లు ఐన చేయవచ్చును.

8. త్రైమాసిక "సహజ్" రిటర్న్ ఫైల్ చేయుటకు ఎంచుకొన్న పన్ను చెల్లింపుదారుడు B2C క్యాటగిరీ క్రింద అవుట్ వార్డ్ సప్లైస్ మరియు రివర్స్ ఛార్జ్ క్రింద పన్ను చెల్లించాల్సిన ఇన్వార్డ్ సప్లైస్ వివరములు మాత్రమే డిక్లేర్ చేయగలడు. అటువంటి పన్ను చెల్లింపుదారుడు, సెక్షన్ 52 క్రింద పన్ను చెల్లించాల్సి వచ్చిన ఈ కామర్స్ ఆపరేటర్ కు ఎటువంటి సప్లైస్ చేయలేడు. అటువంటి

పన్ను చెల్లింపుదారుడు, మిస్సింగ్ ఇన్వాయిస్ లపై క్రెడిట్ తీసుకొనజాలడు మరియు ఎటువంటి ఇతర సప్లైస్ కూడా చేయజాలడు. అయితే నిల్ రేట్, పన్ను మినహాయింపు లేక GST లేని సప్లైస్ చేయగలడు వీటి వివరములను రిటర్న్ లో డిక్లేర్ చేయ నవసరం లేదు.

9. త్రైమాసిక "సుగం" రిటర్న్ ఫైల్ చేయుటకు ఎంచుకొన్న పన్ను చెల్లింపుదారుడు B2C మరియు B2B క్యాటగిరీ క్రింద అవుట్ వార్డ్ సప్లైస్ మరియు రివర్స్ ఛార్జ్ క్రింద పన్ను చెల్లించాల్సిన ఇన్వార్డ్ సప్లైస్ వివరములు మాత్రమే డిక్లేర్ చేయగలడు. అటువంటి పన్ను చెల్లింపుదారుడు, సెక్షన్ 52 క్రింద పన్ను చెల్లించాల్సి వచ్చిన ఈ కామర్స్ ఆపరేటర్ కు ఎటువంటి సప్లైస్ చేయలేడు. అటువంటి పన్ను చెల్లింపుదారుడు, మిస్సింగ్ ఇన్వాయిస్ లపై క్రెడిట్ తీసుకొనజాలడు మరియు ఎటువంటి ఇతర సప్లైస్ కూడా చేయజాలడు. అయితే నిల్ రేట్, పన్ను మినహాయింపు లేక GST లేని సప్లైస్ చేయగలడు వీటి వివరములను రిటర్న్ లో డిక్లేర్ చేయ నవసరం లేదు.

10. నెలవారీ లేక త్రైమాసిక "నార్మల్" రిటర్న్ ఫైల్ చేయు పన్ను చెల్లింపుదారుడు అన్ని రకాల బయటకు చేయు సప్లైస్, స్వీకరించు సప్లైస్ డిక్లేర్ చేయగలడు, మరియు మిస్సింగ్ ఇన్వాయిస్ లపై క్రెడిట్ తీసుకోగలడు

సూచనలు(ఫారం GST ANX-1)

సాధారణ సూచనలు:-

1. పదాలు ఉపయోగించినవి-
   (a) GSTIN : వస్తు సేవ ల గుర్తింపు సంఖ్య
   (b) UIN : ప్రత్యేక గుర్తింపు సంఖ్య
   (c) HSN code : HSN కోడ్
   (d) POS : సప్లై చేసిన ప్రదేశం
   (e) B2B : GSTIN లేక UIN కలిగియున్న రిజిస్టర్డ్ సప్లయర్ లకు చేసిన సప్లై
   (f) B2C : GSTIN లేక UIN లేని వ్యక్తుల కు లేక వినియోగ దారులకు చేసిన సప్లై
   (g) Type of document: ఇన్వాయిస్, రివైజ్డ్ ఇన్వాయిస్, డెబిట్/ క్రెడిట్ నోట్ , బిల్ ఆఫ్ సప్లై, బిల్ ఆఫ్ ఎంట్రీ మొదలైనవి
   (h) ARN : రసీదు గుర్తింపు నెంబర్

2. రిజిస్టర్డ్ కాబడిన వ్యక్తులు సంబంధిత డాక్యుమెంట్ వివరములు త్రైమాసికంలో ఏ సమయము లోనైన లేక అంతకుముందు కాలానికి సంబంధిచిన వాటిని సెప్టెంబర్ నెలకు సంబంధిచిన రిటర్న్ ఫైల్ చేయటానికి గల కాలపరిమితి లోపల లేక వార్షిక రిటర్న్ ఫైల్ చేయుటకు ముందు లేక వార్షిక సంవత్సరం తర్వాత వచ్చే రెండు త్రైమాసికముల లోపల ఏది ముందయితే ఆ లోపల, తరవాత నెల 23 నుంచి 25 తారీఖులు మినహాయించి అప్లోడ్(upload) చేయవచ్చును.

3. సప్లయర్ చేసిన ఏదైనా సప్లైస్ కొరకు ఇచ్చిన డాక్యుమెంట్ లు ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయగలడు. అటువంటి డాక్యుమెంట్ లను గ్రహీత అంగీకరించే సదుపాయం కలదు. సప్లయర్ అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ ల వివరములు సంబంధిత గ్రహీతకు ఎప్పటికప్పుడు కనిపిస్తూ ఉంటాయి

4. టాక్స్ కాలంలో ఇచ్చిన డాక్యుమెంట్లు, అంతకు ముందు కాలానికి చెందిన డాక్యుమెంట్ ల (సంబంధిత టాక్స్ కాలానికి చెందిన రిటర్న్ ఫైల్ చేసిన తర్వాత అప్లోడ్ చేసినవి), అవి అప్లోడ్ చేసిన సప్లయర్ యొక్క సంబంధిత రిటర్న్ నందు పన్ను లయబిలిటీ కొరకు లెక్కింపబడుతాయి.

5. సర్వీస్ లు సప్లైస్ చేయుట కొరకు తీసుకొన్న అడ్వాన్స్ వివరములు దీనిలో తెలుపరాదు . ఈ వివరములు GST RET-3 (Sugam) రిటర్న్ నందు గల టేబుల్ లో 3C(3) వద్ద మరియు దాని అడ్జెస్ట్ మెంట్ టేబుల్ 3C(4) లో తెలుపవలెను.

6. సప్లయర్ రిటర్న్ ఫైల్ చేయు కాలానికి చెందిన డాక్యుమెంట్ లు దాని తర్వాత నెల 10 వ తారీఖు లోపల అప్లోడ్ చేసినట్లైతే దానిపై గ్రహీత క్రెడిట్ తీసుకోగలుగుతాడు. అటువంటి క్రెడిట్ ఉపయోగిచుకోవచ్చు అనగా గ్రహీత రిటర్న్ ఫైల్ చేయునపుడు మాత్రమే వాని(గ్రహీత) యొక్క లెడ్జెర్ కి జమ చేయ బడుతుంది . క్రింద చెప్పబడినవి ద్రుష్యంతములు:

i) గ్రహీత నెలవారీ రిటర్న్ ఫైల్ చేస్తున్నట్లైతే జనవరి 2019 రిటర్న్ 20 ఫిబ్రవరి 2019 న ఫైల్ చేసినట్లు అనుకుంటే అతను తన సప్లయర్ 10 ఫిబ్రవరి 2019 లోపల అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ లపై క్రెడిట్ (సప్లయర్ నెలవారీ రిటర్న్ లేక త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేస్తున్నాడు అనేది సంబంధం లేకుండా) తీసుకోవటానికి అర్హత కలిగి ఉంటాడు .

ii) ఒకవేళ గ్రహీత త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేస్తున్నట్లైతే జనవరి - మార్చి 2019 త్రైమాసికం రిటర్న్ 25 ఏప్రిల్ 2019 న ఫైల్ చేసినట్లు అనుకుంటే అతను తన సప్లయర్ 10 ఏప్రిల్ 2019 లోపల అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ లపై క్రెడిట్ (సప్లయర్ నెలవారీ రిటర్న్ లేక త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేస్తున్నాడు అనేది సంబంధం లేకుండా) తీసుకోవటానికి అర్హత కలిగి ఉంటాడు

7. చేసిన సప్లైస్ కి పన్ను రివర్స్ ఛార్జ్ కింద చెల్లింపవలసి వస్తే వాటి వివరములు వాటి గ్రహీత మాత్రమే తన ANX-1 నందు తెలియ చేయవలెను. సప్లయర్ తెలియచేయనక్కర్లేదు. అటువంటి సప్లైస్ వివరములు GSTIN వారీగా చెల్లించవలసిన పన్ను, పన్ను పరిధిలోనికి వచ్చే విలువ డెబిట్/క్రెడిట్ నోట్ మరియు చెల్లించిన అడ్వాన్స్(అడ్వాన్స్ పై ఇంతకు ముందు చెల్లించిన పన్ను) మినహాయించి తెలుపవలెను.

8. సంబంధిత టేబుల్ నందు HSN కోడ్ తెలియు చేయుటకు లేక ఖాళీగా వదిలివేయుటకు ఐచ్చిక సౌకర్యం పన్ను చెల్లింపుదారులకు కలదు.

9. పన్ను పరిధిలోనికి వచ్చే విలువ మరియు పన్ను రేట్ ను అనుసరించి GST సిస్టం పన్ను లెక్కిస్తుంది. ఆ విధముగా లెక్కించబడిన పన్ను క్రెడిట్ నోట్ /డెబిట్ నోట్ ఇవ్వటం తప్ప మరేవిధముగా మార్చుటకు అవకాశం లేదు. కానీ సెస్సు విలువ మాత్రం పన్ను చెల్లింపుదారుడే తెలియ చేయాలి.

10. అన్ని రకముల సప్లైస్ కి సప్లై చేసిన ప్రదేశం(PLACE OF SUPPLY "POS") వివరములు తప్పనిసరి. రాష్ట్రం లోపల(INTRA STATE) చేసిన సప్లైస్ కి, సప్లై ప్రదేశం(POS) సప్లయర్ రిజిస్టర్ కాబడిన రాష్ట్రం అవుతుంది.

11. IGST సప్లైస్ కి వర్తించే పన్ను రేటు ను డ్రాప్ డౌన్ మెనూ నుంచి ఎంపిక చేసుకోవలెను. రాష్ట్రం లోపల(INTRA STATE) చేయు సప్లైస్ కి వర్తించు టాక్స్ రేటు IGST రేటు లో సగం CGSTకి, సగం SGSTకి. ఒకవేళ సెస్సు వర్తించేటట్లైతే దానిని సెస్సు కాలమ్ నందు తెలియపర్చవలెను

12. సప్లై విలువ, పన్ను మొత్తం ని రెండు డెసిమల్ వరకు పూర్ణ సంఖ్యలో తెలియచేయవచ్చును

13. టేబుల్ 3B నందు తెలియ పరచిన సప్లైస్ కి సంబంధిచిన గ్రహీత ల యొక్క GSTIN/UIN నెంబర్ తప్పక తెలియ పరచవలెను.

14. టేబుల్ 3H కి సంబంధించి, సప్లయర్ GSTIN అందుబాటులో వున్నట్లైతే దానిని తెలియచేయవలెను. GST రిజిస్టర్ కానీ వ్యక్తులనుండి తీసుకొన్న సప్లైస్ కి రివర్స్ ఛార్జ్ ప్రకారము పన్ను చెల్లించవలసి వస్తే, వారియొక్క PAN నెంబర్ తెలుపవలెను.

15. డెబిట్ నోట్/క్రెడిట్ నోట్ మినహాయించగా వచ్చిన సప్లై విలువ నెగటివ్ విలువ అయినచో దానిని అదేవిధముగా తెలియచేయవలెను ఉ.దా. (-100)

16. ఈ రిటర్న్ విధానం అమలులోనికి రాని ముందు సమయమందు గల డాక్యుమెంట్ వివరములు ఈ అనుబంధం నందు గల సంబంధిత టేబుల్ నందు అప్లోడ్ చేయవచ్చు. ఈ వివరములు ఇంతకుముందు GSTR-1 ఫారం నందు అప్లోడ్ చేసి వుండరాదు. ఈ అనుబంధం నందు డిక్లేర్ చేసి అప్లోడ్ చేసిన అన్ని సప్లైస్ చెల్లించాల్సిన పన్ను కొరకు లెక్కింపబడుతాయి. ఒకవేళ సంబంధిత టేబుల్ GSTR.1 నందు ఉండి ఈ ఫారం నందు లేనట్లయితే అటువంటి పన్ను లయబిలిటీ GST RET-3 రిటర్న్ నందు గల టేబుల్ 3A(3) లేక 3C(5) ద్వారా చేయవలెను.

B. టేబుల్ నిర్దిష్ట సూచనలు

వరుస సంఖ్య	టేబుల్ సంఖ్య	సూచనలు
1	2	3
1	3A	రిజిస్టర్ కానీ వ్యక్తులకు మరియు వినియోగదారులకు చేసిన సప్లైస్ ఈ టేబుల్ నందు తెలియచేయవలెను. చేసిన సప్లైస్ టాక్స్ రేట్ వారీగా డెబిట్ నోట్/ క్రెడిట్ నోట్ మినహాయించి తెలుపవలెను. HSN కోడ్ టేబుల్ నందు తెలియ చేయవలసిన అవసరం లేదు
2	3B	➢ రిజిస్టర్డ్ వ్యక్తులకు(GSTIN/UIN కలిగిన వారికి i.e. B2 B) చేసిన అన్ని సప్లైస్(రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లింపవలసినవి మినహా) ఇందులో పొందుపరచ వలెను. టీడీస్ రిజిస్ట్రేషన్ కలిగిన ప్రభుత్వ శాఖలకు మరియు ఇంత సంస్థలకు చేసిన సప్లైస్, టి సి ఎస్ రిజిస్ట్రేషన్ కలిగిన వ్యక్తుల ద్వారా చేసిన సరఫరాలు ఇందులో తెలుపవలెను. ఎటువంటి మార్పులైన ఇందులో కలిగి ఉంటాయి. ➢ కాలమ్ 6 లో చెప్పబడిన విలువ అనగా ఇన్వాయిస్ విలువ. పన్నుపరిధిలోనికి వచ్చే విలువ కాలమ్ 9నందు తెలుపవలెను.
3	3H	➢ చేసిన సప్లైస్ కి పన్ను రివర్స్ ఛార్జ్ కింద చెల్లింపవలసి వస్తే వాటి వివరములు వాటి గ్రహీత మాత్రమే తెలియ చేయవలెను. ఈ టేబుల్ నందు ఇన్వాయిస్ వారి వివరములు తెలియచేయనవసరం లేదు. ➢ నెలలో/త్రైమాసికం లో సప్లైస్ కొరకు చెల్లించిన అడ్వాన్స్ వివరములు తెలియ పరచవలెను.

		➢ క్రెడిట్ నోట్/డెబిట్ నోట్ మరియు టాక్స్ చెల్లించిన అడ్వాన్స్ లు మినహాయించి తర్వాత వచ్చే సప్లైస్ విలువ. ➢ సప్లయర్ కి అడ్వాన్స్ మాత్రమే చెల్లించినచో దీనిని తెలియ పరచినపుడు క్రెడిట్ మెయిన్ రిటర్న్ నందు గల టేబుల్ 4 నందు రివర్స్ చేయవలెను. ఈ క్రెడిట్ సప్లైస్ తీసుకున్న తర్వాత మరియు సప్లయర్ ఇన్వాయిస్ ఇచ్చినపుడు మాత్రమే ఉపయోగించాలి.
4	అన్ని టేబుల్స్ (3 సిరీస్)	➢ సప్లయర్ చేసిన సప్లైస్ కి (రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లింపవలసినవి మినహా) సంబంధించి ఇచ్చిన క్రెడిట్ నోట్/డెబిట్ నోట్ లు సంబంధిత టేబుల్స్ నందు తెలుపవలెను. ఒకవేళ డెబిట్ నోట్/క్రెడిట్ నోట్ లు టాక్స్ రేట్ లో తేడా కొరకు ఇచ్చినట్లయితే, పన్ను పరిధిలోనికి వచ్చే విలువను జీరో గా తెలుపవలెను. అందువలన పన్ను లెక్కింపు మారదు. ఇటువంటి పరిస్థితుల లో పన్ను మొత్తం మాత్రమే తెలుప వలెను

C. **అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ ల యొక్క సవరణలు/ మార్పులు** -

1. **డాక్యుమెంట్ ల యొక్క మార్పులు వచ్చే నెల 10 తారీకు వరకు** - రిటర్న్ ఫైల్ చేయు కాలానికి తర్వాత వచ్చే నెల 10 వరకు సప్లయర్ అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ లను, గ్రహీత అంగీకరించని పక్షంలో మాత్రమే సప్లయర్ ఆ తేదీ వరకు (వచ్చే నెల 10 వరకు) మార్చగలడు. ఒకవేళ గ్రహీత డాక్యుమెంట్ లను అంతకుముందే అంగీకరించినట్లైతే అటువంటి డాక్యుమెంట్ లను గ్రహీత రీసెట్ కానీ అన్ లాక్ గాని చేసిన పక్షం లోనే దానిని సప్లయర్ వచ్చే నెల 10 లోపల మార్పులు చేయగలడు. క్రింద రెండు సందర్భాలు ఎదురు కావచ్చు .
   i) ఒకవేళ గ్రహీత నెలవారీ రిటర్న్ ఫైల్ చేస్తున్నట్లైతే(సప్లయర్ నెలవారీ రిటర్న్ లేక త్రైమాసిక రిటర్న్(NORMAL, SAHAJ, SUGAM) ఫైల్ చేస్తున్నాడా అనేది సంబంధం లేకుండా) , సప్లయర్ అప్లోడ్ చేసిన అన్ని డాక్యుమెంట్ లు గ్రహీత రిటర్న్ ఫైల్ చేయు సంబంధిత నెల తర్వాత వచ్చే నెల 10 లోపల అంగీకరించుటకు అందుబాటులో ఉంటాయి. అంగీకారము తెలిపిన అటువంటి డాక్యుమెంట్ లను గ్రహీత రీసెట్ /అన్ లాక్ చేసిన తర్వాత మాత్రమే సప్లయర్ మార్పులు చేయ గలడు.
   ii) ఒకవేళ గ్రహీత త్రైమాసిక రిటర్న్(NORMAL, SAHAJ, SUGAM) ఫైల్ చేస్తున్నట్లైతే(సప్లయర్ నెలవారీ రిటర్న్ లేక త్రైమాసిక రిటర్న్(NORMAL, SAHAJ, SUGAM) ఫైల్ చేస్తున్నాడా అనేది సంబంధం లేకుండా) , సప్లయర్ అప్లోడ్ చేసిన అన్ని డాక్యుమెంట్ లు గ్రహీత రిటర్న్ ఫైల్ చేయు సంబంధిత త్రైమాసికం తర్వాత వచ్చే నెల 10 లోపల అంగీకరించుటకు అందుబాటులో ఉంటాయి. అంగీకారము తెలిపిన అటువంటి డాక్యుమెంట్ లను గ్రహీత రీసెట్ /అన్ లాక్ చేసిన తర్వాత మాత్రమే సప్లయర్ మార్పులు చేయ గలడు.

2. **సప్లయర్ వైపు సవరణలు** : ఈ రిటర్న్ పద్ధతి ప్రకారము అన్ని రకముల సవరణలు లేక మార్పులు అనేది సప్లయర్ వైపు నుంచి మాత్రమే కలదు. గ్రహీత కు రీ సెట్, అన్ లాక్ , డాక్యుమెంట్లను తిరస్కారం చేయు ఎంపిక కలదు. కానీ సవరణలు లేక మార్పులు సప్లయర్ మాత్రమే చేయగలడు.

3. **తర్వాత నెల 10 వ తారీఖు తరవాత సవరణలు/ మార్పులు**- సప్లయర్ రిటర్న్ ఫైల్ చేయు సంబంధిత నెల/ త్రైమాసికం తరవాత వచ్చే నెల 10 లోపల అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ ల వివరములు గ్రహీత యొక్క ANX-2 నందు ఆటోమాటిక్ గా నమోదు కాబడి అంగీకారము, తిరస్కారము, డాక్యుమెంట్ లు పెండింగ్ నందు ఉంచుటకు అవకాశం కలదు.

4. అంగీకారము, తిరస్కారము, డాక్యుమెంట్ లు పెండింగ్ నందు ఉంచుటకు తగిన సూచనలు ఫారం GST ANX-1 యొక్క సూచనలు నందు కలవు.

5. తిరస్కరించిన డాక్యుమెంట్ వివరములు, గ్రహీత రిటర్న్ ఫైల్ చేసిన తర్వాత మాత్రమే సప్లయర్ కి తెలుప బడుతుంది

6. తిరస్కరించిన డాక్యుమెంట్ లను సప్లయర్ తర్వాత నెల రిటర్న్ లేక త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయు లోపల మార్పులు చేయ గలడు. అయితే అలా మార్పులు చేయబడిన లేక అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ లు, గ్రహీత తర్వాత తెరుచు ఫారం GST ANX-2 నందు అందుబాటులో ఉంటాయి. అయితే అలా మార్పులు చేయబడిన డాక్యుమెంట్ లు అప్లోడ్ చేసిన సంబంధిత టాక్స్ కాలానికి(నెలవారీ లేక త్రైమాసికానికి) చెందిన లయబిలిటీ గా పరిగణన లోకి తీసుకొనబడుతుంది.

7. **డాక్యుమెంట్ లు తరలించుట**- కొన్ని సందర్భములలో డాక్యుమెంట్ ల వివరములు సరైనవే అయినా వాటిని వేరే టేబుల్ నందు తప్పుగా తెలపటం జరుగుతుంది. అందువలన గ్రహీత వాటిని తిరస్కరించటం జరుగుతుంది. ఇటువంటి డాక్యుమెంట్ లను సవరణలు చేయకుండా సంబంధిత టేబుల్ కి తరలించే అవకాశం కలదు.

8. **ఫారం GST RET 1/2/3 ఫైల్ చేయు వారికి కాకుండా వేరేవారికి చేసిన సప్లైస్ కి సంబంధించిన డాక్యుమెంట్ ల సవరణలు (ఉదా. కాంపోజిషన్ పన్ను చెల్లింపుదారులు, ఐ ఎస్ డి, యూ ఐ ఎన్ కలిగిన వ్యక్తులకు చేసిన సప్లైస్)** - ఇటువంటి సప్లైస్ కి సంబంధిచిన డాక్యుమెంట్ లను గ్రహీత తీసుకొనే చర్యలు (అంగీకారము, తిరస్కారము, పెండింగ్ లో ఉంచుట) కు సంబంధము లేకుండా సప్లయర్ ఏ సమయమందు నైనా మార్పుటకు అవకాశం కలదు.

సూచనలు(ఫారం GST ANX-2)

1. సంబంధిత సప్లయర్ అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ వివరములు(సప్లయర్ ఫైల్ చేసిన రిటర్న్ నెలవారీ లేక త్రైమాసిక రిటర్న్ అనే దానితో సంబంధం లేకుండా) ఎప్పటికప్పుడు అవి ఈ అనుబంధం నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంటాయి మరియు వీటిని అప్లోడ్ చేసిన తర్వాత వచ్చే నెల 10 వ తారీకు లోపల గ్రహీత అంగీకరించుట లేక రీసెట్ /అనుమతించుట చేయవచ్చు. దాని తర్వాత కింద వరుస సంఖ్య 2 లో చెప్పబడిన విధానము వర్తిస్తుంది

2. ఆటోమేటిక్ గా నమోదు కాబడిన డాక్యుమెంట్ లను గ్రహీత ఆ డాక్యుమెంట్ లు అప్లోడ్ చేసిన సంబంధిత నెల తర్వాత వచ్చే 10 వ తారీకు తర్వాత కూడా అంగీకారము, తిరస్కారము, పెండింగ్ లో ఉంచటం నిరంతరంగా చేయవచ్చును. ఐతే త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయు వారికి తిరస్కరించిన డాక్యుమెంట్ వివరములు మరియు అటువంటి డాక్యుమెంట్ ల పై తీసుకొనే చర్యలు తర్వాత త్రైమాసిక రిటర్న్ నందు మాత్రమే తెలుపగలరు

3. డాక్యుమెంట్ కి అంగీకారము తెలియచేయటమనగా ఆ డాక్యుమెంట్ లో చెప్పబడిన సప్లైస్ రిటర్న్ ఫైల్ చేయుటకు ముందే గ్రహీత స్వీకరించారని మరియు ఫారం GST ANX-1 నందు తెలుపబడిన ఆ డాక్యుమెంట్ వివరములు సరైనవని అర్ధం.

4. అంగీకరించిన డాక్యుమెంట్ ని మార్పులు చేయటానికి సంబంధిత సప్లయర్ కి అవకాశం ఉండదు. అయితే ఇటువంటి వాటిని పరిష్కరించుటకు విడిగా సౌకర్యం కల్పించబడుతుంది

5. రిటర్న్ ప్రక్రియలో, ఇన్వాయిస్ లోపం ఫైనాన్సియల్ డెబిట్ లేక క్రెడిట్ నోట్ ద్వారా సవరణ చేయలేని చేయటానికి వీలుపడకపోతే దానిని తిరస్కరిస్తుంది. ఉదా:

   a. HSN కోడ్, టాక్స్ రేట్, వేల్యూ మొదలగు వివరములను గ్రహీత అంగీకరించనట్లయితే, ఈ లోపాలను డెబిట్/క్రెడిట్ నోట్ ల ద్వారా సవరించలేరు;

   b. గ్రహీత GSTIN వివరములు తప్పుగా నమోదు చేసినట్లయితే, ఆ డాక్యుమెంట్ వివరములు సప్లై కి సంబంధం లేని వ్యక్తి యొక్క GST ANX-2 నందు కనిపిస్తూవుంటుంది. ఈ లోపాలను డెబిట్/క్రెడిట్ నోట్ ల ద్వారా సవరించలేరు.

6. సప్లయర్ యొక్క GST ANX-1 నందు తిరస్కరించబడినట్లు గా చూపబడిన డాక్యుమెంట్ లను సప్లయర్ సవరణలు చేయగలడు.

7. పెండింగ్ లో ఉంచుట అనగా గ్రహీత ఇన్వాయిస్ నందు గల వివరములు అంగీకరించుట లేదా తిరస్కరించుట అనే నిర్ణయము వాయిదా వేసుకోవటం. దీనికి అనేక కారణములు ఉండవచ్చు . అవి సప్లైస్ ఇంకా తీసుకోకపోవటం, గ్రహీత ప్రస్తుతానికి వాటిపై ఐటీసీ తీసుకోవటమనేది నిర్ణయించుకోలేకపోవటం మొదలైనవి.

8. పెండింగ్ ఇన్వాయిస్ కి సంబంధిచిన ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ మెయిన్ రిటర్న్ GSTR RET-2 యొక్క టేబుల్ 4A నందు చూపబడవు. అటువంటి ఇన్వాయిస్ లు తర్వాత టాక్స్ పీరియడ్ కి సంబంధిచిన GST ANX-2 నందు తెలుపబడుతాయి.

9. పెండింగ్ లో ఉంచ బడిన ఇన్వాయిస్ లు గ్రహీత రిజెక్ట్ చేయనంతకాలం వాటిని సప్లయర్ మార్పులు చేయుటకు వీలు పడదు

10. ANX-2 నందు గల డాక్యుమెంట్ ల పై స్థిరమైన చర్య అంగీకారము, రిజెక్ట్ చేయటం లేక పెండింగ్ లో ఉంచుట జరగకుండా రిటర్న్ ఫైల్ చేసినచో అటువంటి అన్ని డాక్యుమెంట్ లు అంగీకరించినట్లు పరిగణింపబడుతాయి. ఈ రకముగా అంగీకరించునట్లు పరిగణింపబడిన డాక్యుమెంట్ ల కి సంబంధిచిన ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ మెయిన్ రిటర్న్ GST RET-2 యొక్క టేబుల్ 4A నందు ప్రతిబింబిస్తాయి

11. సప్లయర్ రిటర్న్ ఫైల్ చేసారో లేదో అన్న విషయం గ్రహీత సంబంధిత త్రైమాసిక ఫారం ANX-2 నుంచి రిటర్న్ ఫైల్ చేయటానికి గల కాలపరిమితి ముగిసిన తర్వాత తెలుసుకోవచ్చును. గ్రహీత సప్లయర్ రిటర్న్ ఫైల్ చేయు పరిస్థితి గురించి తనిఖీ చేసు కోవచ్చు. ఈ స్థితి ఐటీసీ అర్హతకు ఆటంకం కలిగించదు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ అర్హత అనేది చట్టప్రకారం నిర్ణయింపబడుతుంది

12. సప్లయర్ ట్రేడ్ పేరు GSTIN తో సహా చూపబడుతుంది. ట్రేడ్ పేరు అందుబాటులో లేనట్లైతే లీగల్ పేరు చూపబడుతుంది

13. అంగీకరించిన డాక్యుమెంట్ పై ఐటీసీ క్రెడిట్ వాడుకున్నచొ దానిని వెతికి రిజెక్ట్ చేయటానికి ప్రత్యేక కార్యాచరణ అందిచబడుతుంది. ఇటువంటి డాక్యుమెంట్ పై వాడుకున్న ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ రివెర్సల్ ఫారం GSTR RET-2 యొక్క టేబుల్ 4B(1)నందు, అడ్జస్ట్ మెంట్ ఫారం GSTR RET-2 యొక్క టేబుల్ 4A(6) నందు చేసి వాడుకున్న ఇన్ ఫుట్ టాక్స్ క్రెడిట్ మొత్తం లెక్కించాలి . ఇటువంటి రెవెర్సల్స్ పై, గ్రహీత చట్టప్రకారం తగిన వడ్డీ చెల్లించవలసి ఉంటుంది.

14. త్రైమాసికమునకు సంబంధిచిన మెయిన్ రిటర్న్ GSTR RET-2 ఫైల్ చేసిన పిదప GST ANX-2 ఫైల్ చేసినట్లు పరిగణింపబడుతుంది.

15. సప్లయర్ వరుసగా రెండు టాక్స్ కాలానికి సంబంధించిన రిటర్న్ లు ఫైల్ చేయకుండా తరువాత వచ్చే నెలలో డాక్యుమెంట్ లను ANX-1 నందు అప్లోడ్ చేసినచొ అవి గ్రహీత యొక్క ANX-2 నందు "వీటిపై ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ అందుబాటులో ఉండదని" సూచనతో కనిపిస్తూ ఉంటుంది. వేరే విధముగా చెప్పాలంటే అటువంటి డాక్యుమెంట్ లు గ్రహితకి కనిపిస్తూవుంటాయి తప్ప వాటిపై ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్ చేసుకోలేడు. వాటిని గ్రహీత రిజెక్ట్ చేయటం కానీ సప్లయర్ రిటర్న్ ఫైల్ చేసేవరకు పెండింగ్ లో ఉంచటం కానీ చేయవచ్చు. సప్లయర్ ఒకవేళ త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేస్తుంటే దానికి కాలపరిమితి ఒక త్రైమాసికం అనగా ఒక త్రైమాసిక రిటర్న్ ఫైల్ చేయకపోతే, తర్వాత త్రైమాసికం లో అప్లోడ్ చేసిన ఇన్వాయిస్ ల పై గ్రహీత క్రెడిట్ క్లెయిమ్ చెయ్యలేడు.

సూచనలు(ఫారం GST RET-3)

1. ఒకవేళ ఎటువంటి సప్లైస్ లేని పక్షం లో లేక తీసుకొని పక్షం లో , నిల్ రిటర్న్ SMS ద్వారా తెలియ చేయు సదుపాయం కలదు.

2. సప్లై వివరములు ANX-1 నందు అప్లోడ్ చేసి మరల కొన్ని వివరములు ఆటోమేటిక్ గా ANX-2 లో అప్లోడ్ అయినా వివరములు తో సరిపోల్చి తగిన చర్యలు తీసుకొన్న తరువాత , పన్ను చెల్లింపుదారుడు మెయిన్ రిటర్న్ GSTR RET-3 ఫైల్ చెయవలసి ఉంటుంది

3. ANX-1 మరియు ANX-2 ద్వారా తెలియపరచిన సమాచారం మెయిన్ రిటర్న్ నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది.

4. ఒకవేళ గ్రహీత దగ్గరనుంచి పన్ను అధికముగా వసూలు చేసినచొ , దానిని మెయిన్ రిటర్న్(GST RET-3) నందు గల టేబుల్ 3A లో S.NO. 3 లో లయబిలిటీ గా తెలియచేయవలెను.

5. రిజెక్ట్ చేయబడ్డ సప్లయర్ తప్పుగా అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ ల వివరములు, సప్లైస్ ఇంకా రాకుండా ANX-2 నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడినవి, రెవెర్సల్, అడ్జెస్ట్ మెంట్ మొదలైనవి టేబుల్ 4 నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడుతాయి.

6. సెక్షన్ 51 కింద పన్ను మినహాయింపుదారులు లేక 52 కింద పన్ను చెల్లించాల్సిన వ్యక్తులు, వారు ఫైల్ చేసిన రిటర్న్ GST RET-7 & GST RET-8 ఆధారముగా TDS/TCS మొత్తం ఎల్క్ట్రానిక్ కాష్ లెడ్జెర్ నందు క్రెడిట్ కాబడుతుంది. అయితే SUGAM రిటర్న్ ఫైల్ చేయు వారు ఈ- కామర్స్ ఆపరేటర్స్ (సెక్షన్ 52 కింద టాక్స్ చెల్లించవలసినవారు) ద్వారా సప్లైస్ చేయటానికి అనుమతించబడరు కనుక ఈ టేబుల్ పాతరిటర్న్ పద్ధతి నుండి కొత్త రిటర్న్ పద్ధతి మారే సమయంలో మాత్రమే ఉపయోగించవలెను.

7. ఆలస్యముగా ఫైల్ చేయు రిటర్న్ కి , ఆలస్యముగా చెల్లించే పన్నులకు, ముందు టాక్స్ కాలానికి సంబంధించిన ఇన్వాయిస్ అప్లోడ్ చేసి చెల్లించే పన్నులకు మొదలైన వాటికి సంబంధించిన వడ్డీ, అపరాధ రుసుము సిస్టం లెక్కిస్తుంది.

8. పన్ను చెల్లింపు కొరకు ఐటీసీ అదే హెడ్ లేక ఐటీసీ క్రాస్ యుటిలైజేషన్ చట్టప్రకారం రూల్స్ ననుసరించి చేయవచ్చును. మిగిలిన టాక్స్ కి క్యాష్ చెల్లింపులు చేయ వలెను.

9. ఐటీసీ వినియోగ సూచనలు పేమెంట్ టేబుల్ నందు కలిగి ఉంటుంది. ఐటీసీ వినియోగ సూచనలను పన్ను చెల్లింపుదారుడు మార్చుకొనే అవకాశం కలదు. అయితే ఆ మార్పులు చట్టప్రకారం రూల్స్ ననుసరించి ఉండాలి .

10. రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లించాల్సిన ఇన్వార్డ్ సప్లైస్ కి సంబంధిచిన పన్ను, వడ్డీ , లేట్ ఫీజు, పెనాల్టీ మొదలైన వాటికీ క్యాష్ చెల్లింపులు చేయవలెను .

11. ఇంతకు ముందు కాలానికి సంబంధించిన నెగటివ్ టాక్స్ లయబిలిటీ , ప్రస్తుత కాలానికి సంబంధించిన టాక్స్ లయబిలిటీ తో కలిపి అడ్జెస్ట్ మెంట్ చేసుకొనే సదుపాయం కలదు.

12. పన్ను చెల్లించుటకు ముందు ఎలక్ట్రానిక్ క్యాష్ లెడ్జెర్, ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జెర్ నందు గల బాలన్స్ లను చూసుకొనే సదుపాయం కలదు

13. టేబుల్ 3 B నందు ప్రస్తావించిన రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లించాల్సిన ఇన్వార్డ్ సప్లైస్ విలువ టర్నోవర్ నందు కలుపబడదు. టాక్స్ లయబిలిటీ లెక్కించుటకై మాత్రమే పన్ను కలుపబడుతుంది.

14. పన్ను చెల్లింపునకు తగిన బాలన్స్ ఎలక్ట్రానిక్ కాష్ లెడ్జెర్ నందు లేనిచో, పన్ను చెల్లింపు చేయటకై చలాన్ క్రియేట్ చేసే సదుపాయం కలదు

15. ప్రస్తుత రిటర్న్ ఫైలింగ్ పద్ధతి ప్రవేశపెట్టుటకు ముందు గల కాలానికి సంబంధించిన లయబిలిటీ లేక ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ అడ్జెస్ట్ మెంట్, టేబుల్ 3(టాక్స్ లయబిలిటీ) లేక టేబుల్ 4(ఇన్పుట్ టాక్స్ క్రెడిట్) నందు ప్రస్తావించవలెను.

B. టేబుల్ నిర్దిష్ట సూచనలు

టేబుల్ సంఖ్య	టేబుల్ పార్ట్	సూచనలు
1	2	3
3	***అవుట్వార్డ్ చేసిన సప్లైస్, రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లింపవలసిన ఇన్వార్డ్ సప్లైస్ యొక్క సారాంశం***	
	A. <u>అవుట్వార్డ్ సప్లైస్ వివరములు</u>	
	1.	వినియోగదారులకు, రిజిస్టర్ కానీ వ్యక్తులకు చేసిన పన్ను పరిధిలోకి వచ్చే సప్లైస్ వివరములు ఫారం GST ANX-1 యొక్క టేబుల్ 3 A నందు ఆటోమేటిక్ గ నమోదు కాబడుతాయి. ఇది డెబిట్ నోట్/క్రెడిట్ నోట్ లు పరిగణలోనికి తీసుకొన్న తర్వాత వచ్చే నికర విలువ.
	2	రిజిస్టర్డ్ కాబడ్డ వ్యక్తులకు చేసిన పన్ను పరిధిలోకి వచ్చే సప్లైస్ వివరములు ఫారం GST ANX-1 యొక్క టేబుల్ 3 A నందు ఆటోమేటిక్ గ నమోదు కాబడుతాయి. ఇది డెబిట్ నోట్/క్రెడిట్ నోట్ లు పరిగణలోనికి తీసుకొన్న తర్వాత వచ్చే నికర విలువ
	3	కొత్త రిటర్న్ విధానము ప్రవేశ పెట్టుటకు ముందు కాలానికి సంబంధించి చెల్లించాల్సిన లయబిలిటీ మరియు చెల్లించాల్సిన ఇతర లయబిలిటీ వివరములు పన్ను చెల్లింపుదారుడు ఇందులో పొందుపరచవలెను (ఒకవేళ గ్రహీత దగ్గరనుంచి అధికమొత్తం వసూలు చేసిన పన్ను సహా)

	B. రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లింపవలసిన ఇన్వార్డ్ సప్లైస్	
	1	రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లింపవలసిన ఇన్వార్డ్ సప్లైస్ ఫారం GST ANX-1 టేబుల్ 3 A నుండి ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది. ఇది డెబిట్ నోట్/క్రెడిట్ నోట్ లు, అడ్వాన్స్ లు చెల్లించే సమయం లో పన్నుచెల్లించిన వాటిని మినహాయించి వచ్చే నికర విలువ
	C. **ఇచ్చిన క్రెడిట్ నోట్/డెబిట్ నోట్ ల వివరములు, తీసుకున్న/ అడ్జెస్ట్ చేసిన అడ్వాన్స్ లు మరియు తగ్గించిన ఇతర లయబిలిటీ ల వివరములు**	
	1	అవుట్వోర్డ్ సప్లైస్ కి సంబంధించి ఇచ్చిన డెబిట్ నోట్ వివరములు (రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లించ వలసిన చేసిన సప్లైస్ మినహా) సంబంధిత టేబుల్ (ఫారం GST ANX-1) నుండి గ్రహింపబడి ఆటోమేటిక్ గా నమోదు కాబడుతాయి.
	2	అవుట్వోర్డ్ సప్లైస్ కి సంబంధించి ఇచ్చిన క్రెడిట్ నోట్ వివరములు (రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లించ వలసిన చేసిన సప్లైస్ మినహా) సంబంధిత టేబుల్ (ఫారం GST ANX-1) నుండి గ్రహింపబడి ఆటోమేటిక్ గా నమోదు కాబడుతాయి
	3	ఈ కాలానికి సంబంధించిన సర్వీస్ లు సప్లై నిమిత్తము తీసుకొన్న అడ్వాన్స్ వివరములు రిఫండ్ రసీదు లను పరిగణనలోకి తీసుకొని పన్ను చెల్లింపుదారుడు దీనిలో నమోదు చేయవలెను. ఇది అడ్వాన్స్ లు తీసుకున్నట్లు ఇంతకు ముందు తప్పుగా నమోదు చేసినట్లయితే , దానితో అడ్జెస్ట్ చేసుకోవచ్చు
3	4	ఇంతకు ముందు నమోదు చేసిన తీసుకున్న అడ్వాన్స్ ల అడ్జెస్ట్ మెంట్ వివరములు పన్ను చెల్లింపుదారుడు దీనిలో నమోదు చేయవలెను. అదనపు అడ్జెస్ట్ మెంట్ ఏమైనా ఉంటే అది తర్వాత టాక్స్ కాలానికి సంబంధించిన రిటర్న్ నందు తెలియ పరచ వలెను
	5	కాంపోజిషన్ లెవీ నుండి నార్మల్ లెవీ మారు క్రమములో అవుట్ పుట్ టాక్స్ లయబిలిటీ తగ్గినా లేక లయబిలిటీ ఇతర తగ్గింపులు పన్ను చెల్లింపుదారుడు ఇందులో నమోదు చేయావలెను.
	ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయిమ్ కొరకు తీసుకొన్న సప్లైస్ సారాంశం	
	A. ఫారం GST ANX-1 మరియు చర్యలు తీసుకొన్న ఫారం GST ANX-2 మరియు ఇతర క్లెయిమ్స్ నుండి ఆటోమేటిక్ గా నమోదు కాబడిన ఐటీసీ వివరములు	
	1.	రిటర్న్ ఫైల్ చేయక ముందు ఫారం GST ANX-2 నందు రిజెక్ట్ చేసిన డాక్యుమెంట్ ల లో కలిగి ఉన్న క్రెడిట్ మొత్తం క్రెడిట్/ డెబిట్ నోట్ లు మినహాయించి ఇందులో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది.
	2	ఫారం GST ANX-2 నందు పెండింగ్ లో ఉంచిన డాక్యుమెంట్ ల లో కలిగి ఉన్న క్రెడిట్ మొత్తం క్రెడిట్/ డెబిట్ నోట్ లు మినహాయించి ఇందులో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది

4	3	ఫారం GST ANX-2 నందు అంగీకరించిన (డీమ్డ్ అంగీకారం కలిపి) డాక్యుమెంట్ ల లో కలిగి ఉన్న క్రెడిట్ మొత్తం క్రెడిట్/ డెబిట్ నోట్ లు మినహాయించి ఇందులో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది.
	4	అర్హత కలిగిన క్రెడిట్, సప్లైస్ రాలేదని GSTR-3B నందు క్లెయిమ్ చేసుకొని యెడల దానిని ఇక్కడ క్లెయిమ్ చేసుకోవలెను
	5	ఫారం GST ANX-1 టేబుల్ 3H నందు నమోదు చేయబడిన రివర్స్ ఛార్జ్ కింద పన్ను చెల్లించాల్సిన తీసుకొన్న సప్లైస్ (డెబిట్/ క్రెడిట్ నోట్ లు మినహాయించి) పై ఉన్న క్రెడిట్, అడ్వాన్స్ లు చెల్లించే సమయం లో చెల్లించిన పన్ను వివరములు ఇందులో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతాయి.
	6	i) కొన్ని పరిస్థితుల లో సప్లయర్ ఇన్వాయిస్ కి సంబంధించి క్రెడిట్ నోట్ ఇస్తుంటారు, కానీ గ్రహీత ఆ ఇన్వాయిస్ ల పై సూన్య లేక పాక్షికంగా క్రెడిట్ తీసుకొని ఉంటాడు. క్రెడిట్ నోట్ అంగీకరించినట్లైతే క్రెడిట్ రివెర్సల్ కి దారి తీస్తుంది ఇలా చేయటం వలన కొన్ని పరిస్థితులలో గ్రహీత రెండు సార్లు క్రెడిట్ రివెర్సల్ చేయటం జరుగుతుంది. దీని కొరకు సప్లయర్ ఇచ్చిన క్రెడిట్ నోట్ ల వలన కలిగిన నష్టం పై ఉన్న క్రెడిట్ స్వంతముగా అడ్జెస్ట్ చేసుకొనే సదుపాయం కలుగ చేయబడింది **<u>ఉదాహరణలు</u>** a) మే నెలలో సప్లయర్, గ్రహీతకు రూ.1000కు ఒక ఇన్వాయిస్ ఇచ్చారు. గ్రహీత ఆ ఇన్వాయిస్ ను తన ఫారం GST ANX-2 నందు అంగీకరించటం వలన దానిపై వున్నా క్రెడిట్ గ్రహీత ఫారం GST RET-1 నందు ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది. అయితే సప్లయర్ జూన్ నెలలో ఒక క్రెడిట్ నోట్ ఇచ్చారు దీనిని గ్రహీత తన ఫారం GST ANX-2 నందు అగీకరించటం జరిగింది. ఇలా క్రెడిట్ నోట్ అంగీకరించటం వలన , దానిపై ఉన్న క్రెడిట్ రివర్స్ కాబడి అది ఫారం GST RET-1నందు చూపబడుతుంది. ఇటువంటి పరిస్థితులలో ఎటువంటి అడ్జెస్ట్ మెంట్ చేయవలసిన అవసరం లేదు. b) మే నెలలో సప్లయర్, గ్రహీతకు రూ.1000కు ఒక ఇన్వాయిస్ ఇచ్చారు. గ్రహీత ఆ ఇన్వాయిస్ ను తన ఫారం GST ANX-2 నందు అంగీకరించి దానిపై వున్నా క్రెడిట్ లో 50% మాత్రం ఫారం GST RET-1 నందు తీసుకోవటం జరిగింది. అయితే సప్లయర్ జూన్ నెలలో ఒక క్రెడిట్ నోట్ ఇచ్చారు దీనిని గ్రహీత తన ఫారం GST ANX-2 నందు అంగీకరించటం జరిగింది. ఇలా క్రెడిట్ నోట్ అంగీకరించటం వలన , దానిపై ఉన్న క్రెడిట్ రివర్స్ కాబడి అది ఫారం GST RET-1నందు చూపబడుతుంది. ఇటువంటి పరిస్థితులలో గ్రహీత 50% క్రెడిట్ పైకి అడ్జెస్ట్ మెంట్ చేసుకో గలడు. ఎందువలననగా మొదట ఒరిజినల్ ఇన్వాయిస్ పై 50% క్రెడిట్ మాత్రం తీసుకున్నాడు

		c) మే నెలలో సప్లయర్, గ్రహీతకు రూ.1000కు ఒక ఇన్వాయిస్ ఇచ్చారు. గ్రహీత ఆ ఇన్వాయిస్ ను తన ఫారం GST ANX-2 నందు అంగీకరించి దానిపై ఉన్న ఎటువంటి క్రెడిట్ ఫారం GST RET-1 నందు తీసుకోవటం జరగలేదు. అయితే సప్లయర్ జూన్ నెలలో ఒక క్రెడిట్ నోట్ ఇచ్చారు దీనిని గ్రహీత తన ఫారం GST ANX-2 నందు అంగీకరించటం జరిగింది. ఇలా క్రెడిట్ నోట్ అంగీకరించటం వలన , దానిపై ఉన్న క్రెడిట్ రివర్స్ కాబడి అది ఫారం GST RET-1నందు చూపబడుతుంది. ఇటువంటి పరిస్థితులలో గ్రహీత 100% క్రెడిట్ పైకి అడ్జెస్ట్ మెంట్ చేసుకో గలదు ఎందువలననగా మొదట ఒరిజినల్ ఇన్వాయిస్ ఎటువంటి క్రెడిట్ తీసుకోలేదు ii) ఇతర ఐటీసీ రీ క్లెయిమ్ ఇక్కడ తెలుపవలెను
	B. క్రెడిట్ రివర్స్ వివరములు	
	1.	ఏదైనా త్రైమాసికం లో ఒక డాక్యుమెంట్ అంగీకరించి రిటర్న్ ఫైల్ చేసిన పిదప గ్రహీత రిజెక్ట్ చేసినచో దాని విలువ, ఐటీసీ మొత్తం, రిజెక్ట్ చేసిన వెంటనే ఫైల్ చేయు రిటర్న్ లో ఇక్కడ ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది. ఈ మొత్తం డెబిట్ క్రెడిట్ నోట్ లు మినహాయించి నికరం.
	2.	గ్రహీత టేబుల్ 4A లో అందుబాటులో ఉన్న క్రెడిట్ నుండి అనర్హమైన క్రెడిట్ ని ఇక్కడ తెలుపవలెను
	3.	రూల్ 37,39,42 & 43 కింద రివర్స్ చేయబడ్డ క్రెడిట్ వివరములు ఇక్కడ తెలుపవలెను.
	4	పైన S.NO. 1 TO 3 లో లేని ఇతర రెవెర్సల్, కంపొజిషన్ లెవీ నుండి నార్మల్ లెవీ కి మారుక్రమములో తగ్గించబడ్డ ఐటీసీ వివరములు ఇక్కడ తెలుపవలెను
	C. రివెర్సల్ తర్వాత అందుబాటులో ఉన్న ఐటీసీ క్రెడిట్	
	1	టేబుల్ 4A నందు అందుబాటులో ఉన్న క్రెడిట్ మరియు టేబుల్ 4B నందు రివెర్సల్ గా తెలుప బడిన క్రెడిట్ కి గల తేడా ఆ టాక్స్ కాలానికి అందుబాటులో ఉన్న క్రెడిట్.
	D. త్రైమాసికంలో మొదట రెండు నెలలో ప్రకటించిన ఐటీసీ	
	1.	ఫారం GST PMT-08 లో మొదట రెండు నెలలో ప్రకటించిన ఐటీసీ S.NO. 1 & 2 వద్ద మొదట నెల, రెండో నెల వరుస క్రమములో త్రైమాసికంలో ఆటోమేటిక్ గా నమోదు కాబడుతుంది.
	E. అందుబాటులో ఉన్న నికర ఐటీసీ	
	1.	టేబుల్ 4C మరియు టేబుల్ 4D నందు తెలుప బడిన క్రెడిట్ మధ్య గల తేడా ఆ టాక్స్ కాలానికి నికరంగా అందుబాటులో ఉన్న క్రెడిట్ మరియు ఇది ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జెర్ నందు వాడుకొనుటకు నమోదు చేయబడుతుంది